విషయము నెం. 50 :

రి.క.నెం.20/84/91.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - కేటాయింపులు - వివిధ లేఔట్‌లలో స్థల కేటాయింపు రద్దునకు విధాన నిర్ణయము - గురించి.

---

1964వ సంవత్సరము నుంచి విశాఖ నగరాభివృద్ధి సంస్థ వివిధ లేఔట్‌లలో స్థలములను కేటాయించినది. కేటాయింపు నిబంధనల ప్రకారము కేటాయింపు పొందిన వ్యక్తులు 6 నెలల లోపున భవన నిర్మాణము చేపట్టి 2 సంవత్సరముల లోపున పూర్తి చేయవలెను.

విశాఖ నగరాభివృద్ధి సంస్థ వివిధ పాత లేఔట్‌లలో స్థలములను పై నిబంధనలను ఉల్లంఘించుట వలన రద్దు చేసినది. రద్దు పరచిన ఉత్తర్వులు అందిన తరువాత చాలా మంది కేటాయింపు పొందిన వ్యక్తులు, కేటాయించిన స్థలములలో భవన నిర్మాణము చేయుటకు కాలము పొడిగించమని నివేదనలు చేసుకొనిరి.

సదరు విషయము బోర్డు విధాన నిర్ణయము కొరకు సమర్పించడమైనది. విశాఖ నగరాభివృద్ధి సంస్థ తే/24-02-1987దీన తీర్మానము నెం.163 లో ఈ విషయమును సానుభూతి పూర్వక పరిశీలనతో అటువంటి రద్దు గావించిన అభ్యర్థులకు తే/30-06-1987దీ లోపల నిర్మాణము చేయుటకు కాల పరిమితి పొడిగించు నిమిత్తమై తీర్మానించడమైనది.

కొంతమంది కేటాయింపు దారులు భవన నిర్మాణ నిమిత్తము అప్పు పొందుటకు ''నో అబ్జెక్షన్ సర్టిఫికేటు'' పొందు నిమిత్తం దరఖాస్తులు చేసి యుంటిరి.

సదరు తీర్మానము ప్రకారము ''నో అబ్జెక్షన్ సర్టిఫికేటు'' దరఖాస్తు చేసిన కేటాయింపు దారులకు ఏదేని ఆర్థిక సహాయ సంస్థ యందుగాని ఎల్.ఐ.సి.యందు గాని తనఖా పెట్టు నిమిత్తము జారీ చేయడమైనది. సదరు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు యందు భవన నిర్మాణము తే/30-06-1987దీలోగా పూర్తి చేయవలయునని ఆదేశించడమైనది. కొంత మంది అభ్యర్థులు తమ అభ్యర్థనలలో భవన నిర్మాణము తే/30-06-1987దీలోగా భవన నిర్మాణము పూర్తి కావలెనని ఆదేశించిన ఆదేశమును తొలగింపవలయునని, ఆర్థిక సహాయము చేయు సంస్థలు ఆదేశము ప్రకారము కోరి యుంటిరి.

పై విధానము ప్రకారము తే/30-06-1987దీ వరకు పొడిగించిన కాల పరిమితిని స్థల నిరీక్షణ చేసిన పిదప అనగా కట్టడము ప్రారంభించిన వారల మరికొంత కాలము వరకు పొడిగించు నిమిత్తము మరియు, రద్దు కావించు ఆదేశములు పొంది యుండియు అభ్యర్థులు భవన నిర్మాణము నేటికిని ప్రారంభించనిచో, అటువంటి స్థలములను తిరిగి నగరాభివృద్ధి సంస్థ సదరు స్థలములను పొందు నిమిత్తము బోర్డు యొక్క విధాన నిర్ణయము కొరకు సమర్పించడమైనది.

50

50. గృహములు నిర్మించుకొనుటకు కాల పరిమితిని తే/31-12-1987దీ వరకూ పొడిగించుచూ
తీర్మానించడమైనది.

అధ్యక్షులు.